

వాంకిడి తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు

సీపీఎస్‌ను రద్దు చేయాలని జిల్లా వ్యాప్తంగా..

ఆందోళనలు

- తహసీల్దార్ కార్యాలయాల్లో వినతులు

9లో

- ఆసిఫాబాద్

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20

కుమరం భీం

బుధవారం 9 ఆగస్టు 2017

'స్వచ్ఛ'తకు 'మచ్చ'

- స్వచ్ఛ మున్సిపాలిటీ పథకం పక్కదారి
- వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలు
- కొందరు నాయకులు, అధికారుల చేతివాటం
- కొత్తగా నిర్మించినట్టు పాత వాటికే పూతలు
- విచారణ జరిపితే మరిన్ని వెలుగులోకి..





కాగజ్‌నగర్‌లో పాత మరుగుదొడ్డికి కొత్త పూతలు



పట్టణాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం స్వచ్ఛ మున్సిపాలిటీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా గత ఏడాది కాగజ్‌నగర్ మున్సిపాలిటీకి రూ.2.20 కోట్లు కేటాయించింది. మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారుడికి రూ.12 వేలు మంజూరు చేయనుంది. ఇప్పటివరకు ఈ పథకానికి 2672 దరఖాస్తులు వచ్చాయి. నిధులు పుష్కలంగా ఉండడంతో అధికారులు ఎలాంటి విచారణ జరపకుండానే దరఖాస్తుదారులందరినీ లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో కొందరు దళారులు, నాయకులు, అధికారులు కుమ్మక్కై చేతివాటం ప్రదర్శిస్తున్నారు. పాత వాటికే పూతలు వేసి కొత్తగా నిర్మించినట్టు బిల్లులు స్వాహా చేస్తున్నారు. కొన్నిచోట్ల నిర్మాణాలు పూర్తికాకుండానే అయినట్టు చూపి బిల్లులు డ్రా చేస్తున్నారు. ఇటీవల అధికారులు పరిశీలనతో ఈ విషయాలు వెలుగుచూశాయి. పూర్తి స్థాయిలో విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి. 6లో - కాగజ్‌నగర్

నేడు కాగజ్‌నగర్‌కు కోదండరామ్ రాక

6లో - కాగజ్‌నగర్ టౌన్

అర్ధాకలితో చదువులు

- వారం రోజులుగా అందని మధ్యాహ్న భోజనం
- బియ్యం సరఫరా కాలేదంటున్న నిర్వాహకులు
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

6లో - చింతలమానెపల్లి

కలెక్టర్ సీరియస్..

- వాంకిడి మండలం మర్కగూడలో పర్యటన
- పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, ఎస్సీ హాస్టల్ తనిఖీ
- ఉపాధ్యాయుడు, అంగన్‌వాడీ కార్యకర్త సస్పెన్షన్
- హెచ్‌డబ్ల్యూఓ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంకు చార్జీ మెమో
- విధులు నిర్వర్తించడంలో నిర్లక్ష్యంపై మండిపాటు

9లో - వాంకిడి



మర్కగూడ గ్రామస్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ చంపాలాల్

'ఆది' నుంచీ అదే వేదన!

- కనీస హక్కులకు నోచుకోని అడవిబిడ్డలు
- విద్య, వైద్యం మౌలిక వసతులకు దూరం
- మనుగడ కోసం తప్పని పోరాటం
- నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

మధ్య పేజీల్లో - జన్నారం/ఉట్నూర్

ఇంటర్వ్యూ INTERVIEW

ఉపాధి కూలీలకు చేతినిండా పని..

బీ. వెంకటి, మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి



మందమర్రి : గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో కూలీలకు చేతినిండా పని కల్పిస్తున్నామని మంచిర్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బీ వెంకటి స్పష్టం చేశారు. ప్రస్తుతం హరితహారం కింద మొక్కలు నాటిస్తున్నామన్న ఆయన, ప్రభుత్వ ఆదేశాలమేరకు కూలీల ఆధార్ కార్డులను బ్యాంకు ఖాతాలతో అనుసంధానిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఉపాధిహామీ పనులు ఎలా జరుగుతున్నాయి?

అధికారి : జిల్లాలో ఉపాధిహామీ పనులు కొంత వెనుకబడ్డాయి. వర్షాకాలం కావడంతో చాలా మంది కూలీలు వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. కూలి ఎక్కువగా ఉండడంతో అటువైపే మొగ్గుచూపుతున్నారు. ప్రభుత్వం తరుపున ఉపాధి హామీ కూలీలకు చేతినిండా పని కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ప్రస్తుతం హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటిస్తున్నాం. 10 వేల నుంచి 15 వేల మంది కూలీలు ఈ పనులు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి : ఉపాధి కూలీల ఖాతాలతో ఆధార్ అనుసంధానం ఎక్కడి దాకా వచ్చింది?

అధికారి : పెద్ద సంఖ్యలో కూలీలకు ఆధార్, బ్యాంక్ ఖాతాలు లేవు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కూలీలందరితో బ్యాంకు ఖాతాలు తెరిపిస్తున్నాం. వాటిని ఆధార్ కార్డులతో అనుసంధానిస్తున్నాం. కూలీలకు వేతనాల చెల్లింపుల్లో జాప్యం లేకుండా, వారి డబ్బులు ఎవరు కాజేయకుండా ఈ ప్రక్రియ దోహదపడుతుంది. మొత్తం మీద నగదు రహిత లావాదేవీల దిశగా వెళ్తున్నాం. పారదర్శకత పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఉపాధిహామీ కూలీలు ఎంతమంది ఉన్నారు?

అధికారి : జిల్లాలో 2,50,000 జాబ్‌కార్డు కలిగి ఉన్న కూలీలున్నారు. ఒక్కో కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు పని చేస్తుంటారు. మంది ఉన్నారు. ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు పనికి వచ్చిన కుటుంబాలు 66 వేలు మాత్రమే. లక్షకు పైగా కూలీలు, గత సంవత్సరం పని చేయగా వారికి 41.5 కోట్లు చెల్లించాం. ఈ సంవత్సరం ఇప్పటికే 46 వేల కోట్లు చెల్లించాం.

ఆంధ్రజ్యోతి : ఉపాధిహామీ కింద ప్రధానంగా ఏ పనులు చేపడుతున్నారు?

అధికారి : ఉపాధిహామీ కింద ఊట కుంటలు, ఫాంపాండ్స్, చేపల చెరువుల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నాం, బావులు తవ్వుకోవచ్చు. కాలువ పూడిక తీత, హరితహారం కింద మొక్కలు నాటడం, వాటి నిర్వహణ, హార్టీకల్చర్, నర్సరీల ఏర్పాటు, సీసీ రోడ్ల పనులు, మధ్యాహ్నా భోజన షెడ్ల నిర్మాణం చేపడుతున్నాం. 40 వైకుంఠదామాలు నిర్మిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఈ సంవత్సరం పురోగతి ఎలా ఉంది?

అధికారి : 2016-17 ఆర్థిక సంవత్సరం రూ.46 కోట్లు వచ్చాయి. 66 లక్షల పని దినాలకు గాను 32 లక్షల పని దినాలు పూర్తి చేశాం. ఉపాధిహామీ పనులతో మందమర్రిలో మామిడిగట్టు, జెండవెంకటాపూర్, ఆవడంలాంటి ప్రాంతాల్లో మామిడి తోటలు అభివృద్ధి చేశాం. ఈ పథకాన్ని జిల్లాలో సంపూర్ణంగా అమలు చేసి రాష్ట్రంలోనే మొఓదటి స్థానంలో నిలుపుతాం.

కష్టాల కడలిలో.. కాంట్రాక్టు కార్మికులు



- ● సింగరేణిలో రెగ్యులరైజేషన్ కోసం 26 వేల మంది ఎదురుచూపులు
- ● కనీస వేతనాలు లేక కార్మిక కుటుంబాల ఇక్కట్లు

శ్రీరాంపూర్ : సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు కష్టాల కడలిలో ఈదుతున్నారు. ఉద్యోగాలను రెగ్యూలరైజ్ చేస్తామన్న హామీ హామీగానే మిగిలిపోవడంతో భారంగా బతుకులీడుస్తున్నారు. తమ ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలంటూ 20 ఏళ్లుగా చేస్తున్న పోరాటాలు నేటికీ ఫలించలేదు. ఫలితంగా కార్మికులు కనీస వేతనాలు సహా ఎలాంటి సంక్షేమానికి నోచుకోవడం లేదు.

సింగరేణిలో 26 వేల మంది..

దేశంలోని వివిధ బొగ్గు పరిశ్రమల్లో 1.5లక్షల మంది, సింగరేణిలో 26వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు కొనసాగుతున్నారు. సింగరేణికాలరీస్‌లో సివిల్, సివిక్, సులభ్, అన్వేషణ, సెక్యూరిటీ, ఓపెన్‌కాస్టు ఓబీ, వర్క్‌షాప్, ఏరియా స్టోర్స్, బెల్ట్ క్లీనింగ్, పర్చేస్, గెస్ట్‌హౌజ్, గార్డెన్లు, క్యాంటిన్లు, కోల్ ట్రాన్స్‌పోర్టు, హౌజ్‌కీపింగ్, రోడ్స్ క్లీనింగ్‌తో పాటు పలు విభాగాల్లో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి కనీస వేతనాలు అమలు చేయాలంటూ ఎన్నో ఏళ్లుగా పోరాటాలు కొనసాగుతున్నాయి. బోనస్, వైద్యసౌకర్యం, బ్యాంకు వేతనాలు, రక్షణ పరికరాలు, దుస్తులు, బూట్లు అందజేయాలని కార్మికశాఖ అధికారులు ఆదేశిస్తున్నప్పటికీ సింగరేణిలోని కాంట్రాక్టర్లు, యాజమాన్యం అమలు చేయడం లేదని కార్మికులు వాపోతున్నారు.

మాట ఇచ్చి మరచిపోయి..

తెలంగాణ ఉద్యమ కాలంలోనూ, అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో ఉన్న కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇచ్చి, మరచిపోయారు. దీంతో తాము చాలీచాలని జీతాలతో పిల్లలను పోషించుకోలేక, మంచి చదువులు చదివించలేక సతమతమవుతున్నామని కాంట్రాక్ట్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2012లో తొమ్మిదో వేజ్‌బోర్డు ఒప్పందం సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు నెలకు రూ.16వేల నుంచి హైపవర్ కమిటీ వేతనాలు ప్రారంభించాలని సర్క్యూలర్ విడుదల చేసినప్పటికీ సింగరేణిలో అమలు చేయడం లేదు.. 2013జనవరి నుంచి హెచ్‌పీసీ వేతనాలు అమలు కావాల్సి ఉన్నా పట్టించుకోవ డం లేదు. కనీసం 2017 జనవరిలో అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.359, సెమిస్కిల్డ్ కార్మికులకు రూ.420, స్కిల్డ్ కార్మికులకు రూ.506 చొప్పున దినసరి వేతనం అమలు చేయాలని కార్మిక శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ సింగరేణి యాజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదు.



కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న కనీస వేతనాల అమలు సలహా మండలి చైర్మన్ గోవర్ధన్ (ఫైల్)

కనీస వేతనాల అమలు సలహా మండలి చైర్మన్ పర్యటించినా..

కనీస వేతనాల అమలు సలహా మండలి చైర్మన్ ఆవుల గోవర్ధన్ సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలను సందర్శించారు. గత నెలలో వారం పాటు వర్క్‌షాప్, స్టోర్, సివిల్ డిపార్టుమెంట్, సెక్యూరిటీ, సానిటేషన్ తదితర విభాగాలను స్వయంగా సందర్శించి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిశీలించారు. కనీస వేతనాల అమలుకు కాంట్రాక్టర్లు, యాజమాన్యాలు సరైన చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి డైరెక్టర్లు, సీఎండీతో స్వయంగా సమావేశమై కాంట్రాక్టు కార్మికులకు కోలిండియా సర్క్యూలర్‌ను అమలు చేయాలని కోరారు. పార్లమెంట్‌లో కాంట్రాక్టు కార్మికుల స్థితిగతులపై తెలంగాణ ఎంపీలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. అయినప్పటికీ కనీస వేతనాలు, హెచ్‌పీసీ వేతనాల అమలుపై యాజమాన్యాలు స్పందించడం లేదని కాంట్రాక్టు కార్మికులు వాపోతున్నారు.

కొన్ని రాష్ట్రాల్లో కనీస వేతనాలు

- బ్రహ్మానందం, ఎస్‌సీసీడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



కనీస వేతనాలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలంటూ హర్యానా, బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో చేసిన ఆందోళనలు ఫలించాయి. కానీ సింగరేణిలో మాత్రం అమలుకావడం లేదు. బొగ్గు పరిశ్రమల్లోని కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాల అమలు కోసం ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, ఢిల్లీలో ఆందోళనలు చేశాం. దీంతో హెచ్‌పీసీ వేతనాలకు ఉత్తర్వులు జారీ అయినప్పటికీ పట్టించుకోవడం లేదు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- మేకల సదయ్య, సివిక్ కార్మికుడు



సింగరేణి సివిక్ విభాగంలో పనిచేస్తున్నాం. ఇక్కడ సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదు. శాశ్వత ఉద్యోగులు పని చేసే స్థానంలో నియమించినప్పటికీ కనీస వేతనాలు, చట్టబద్ధమైన హక్కులు కల్పించకపోవడంతో కుటుంబాలను పోషించుకోలేకపోతున్నాం. పిల్లలను చదివించడం భారంగా మారింది. ఏనాటికైనా జీతాలు పెరుగుతాయనే ఆశతోనే పని చేస్తున్నాం.

పర్మనెంట్ చేస్తేనే బతుకుతాం

- హేమ, సివిక్ కార్మికురాలు



ఎన్నో ఏళ్లుగా చాలీచాలని జీతాలతో అరిగోస పడుతున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేస్తే మేమూ, మా కుటుంబాలు బతుకుతాం. లేదంటే రోడ్డున పడుతాం. సింగరేణిలో మహిళలకు సరైన అవకాశాలు కల్పించడం లేదు.

అధికారులను బాధ్యులను చేస్తేనే..

- మేకల దాసు, కాంట్రాక్టు వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు



సింగరేణిలో అధికారులను బాధ్యులను చేస్తేనే కనీస వేతనాల చట్టం అమలవుతుంది. కోలిండియా ఆదేశాలు, కేంద్ర ప్రభుత్వ సర్క్యూలర్లు ఉన్నప్పటికీ అమలు చేయడం లేదు. జేబీసీసీఐ సమావేశాల్లోనూ జాతీయ సంఘాలు, బొగ్గు మంత్రిత్వశాఖ అధికారుల సమక్షంలో హెచ్‌పీసీ వేతనాలు అమలు చేస్తామని అంగీకరించిన సింగరేణి యాజమాన్యం ఆ తర్వాత పట్టించుకోకపోవడం అన్యాయం. ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు కార్మికులు శ్రమదోపిడీకి గురవుతూ ఆర్థికంగా చితికిపోతున్నారు. వారిని పర్మినెంట్ చేస్తే తప్ప సమస్యకు పరిష్కారం లేదు.

ఆధ్యాత్మికం

నమస్కారంలోనే సంస్కారం

దండేపల్లి: నమస్కారం చేయడమనేది భారతీయ సంస్కృతిలో ఓ భాగం. అది సంస్కారానికి నాంది లాంటిది. నమస్కారంలో ఎన్నో రకాలున్నాయి. కళ్లతో, తలవంచి, చేతులు జోడించి, నడుమువంచి, మోకాళ్లపై నిలబడి, సాష్టాంగపడి నమస్కరిస్తుంటారు. మనకంటే పెద్దలను చూడగానే వెంటనే నమస్కారమండీ అనడం బాల్యం నుంచే నేర్చుకోవాల్సిన అవసరముంది. భగద్గీత ప్రకారం అందరి హృదయాల్లో భగవంతుడున్నాడు. అందుకే చేతులు హృదయానికి జోడించి, తాకించి నమస్కారం చేస్తాం. ఎదుటి మనిషిలో భగవంతుని చూస్తున్నామన్న సంస్కారానికి గుర్తే నమస్కారం. దేవునికి ఆచార్యులకు, సన్యాసులకు సాష్టాంగ నమస్కారం చేస్తారు. వాద ప్రతివాదాలు కానీ మరే విషయాలైనా నమస్కారంతో ప్రారంభిస్తే శత్రుభావన ప్రవేశించదు.

● నమస్కారం విలువ ఎంతో గొప్పది..

- సంతోష్‌కుమార్‌శర్మ పురోతులు ద్వారక



నమస్కారానికి ఎంతో విలువ ఉన్నది. కృత యుగం నుంచి దీనికి ప్రాదాన్యముంది. ఎదుటి వారిని ప్రసన్నం చేసుకోవాలన్నా, మనలో అహంకారం పోవాలన్నా నమస్కారమే సాధనం. పెద్దవారికి రెండు చేతు లు జోడించి నమస్కరించడం, చిన్నవారిని రెం డు చేతులతో ఆశీర్వదించడం అలవాటు చేసు కోవాలి.

Employee Voice

ఉద్యోగి వాయిస్

ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్లకు..

ఉద్యోగ భద్రత కల్పించాలి

- కాంపెల్లి శంకర్, తెలంగాణ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి



బెల్లంపల్లి టౌన్: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. రాష్ట్రంలోని పాలిటెక్నిక్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అనేక సంవత్సరాలుగా 4,500 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు పని చేస్తున్నారు. వారికి నేటికి ఉద్యోగ భద్రత లేదు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం పనిచేస్తున్న వారికి డీఏ, హెచ్‌ఆర్‌ఏ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చెల్లించాలి. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి. ఈసమస్యను ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఉన్నత విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లాం. అయినా స్పందించడంలేదు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం లెక్చరర్లంతా పోరాటానికి సిద్ధం కావాలి.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



మద్యం బాటిళ్లను పరిశీలిస్తున్న ఎస్సై లక్ష్మణ్

కన్నెపల్లి: మండలంలోని రెబ్బెన గ్రామంలో ఎక్స్ రోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని మంగళవారం సాయంత్రం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై లక్ష్మణ్ తెలిపిన ప్రకారం... నెన్నెల నుంచి కృష్ణపెల్లికి ప్యాసింజర్ ఆటో (ఏపీ 01వై 8673)లో మద్యం తరలిస్తున్నారనే సమాచారం రావడంతో ఎక్స్ రోడ్డు వద్ద మకాం వేసి పట్టుకున్నారు. పట్టుబడిన వాటిలో ఓసీ క్వార్టర్‌లు 140, ఓసీ ఆఫ్ బాటిల్‌లు 24, చీప్ లిక్కర్లు 48, నాకౌట్ బీర్లు 48 ఉండగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యం తరలిస్తున్న సతీష్, డ్రైవర్ రాజేష్‌లను పోలీసులుఅదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మద్యం పట్టుకున్నవారిలో ఎస్సైతో పాటు సిబ్బంది కిషన్, సమ్మయ్యలు ఉన్నారు.

వారసంతలో పిచ్చి కుక్క స్వైర విహారం

జన్నారం: మండల కేంద్రంలో మంగళవారం వారసంతలో ఒక్కసారిగా పిచ్చికుక్క స్వైర విహారం చేస్తూ కూరగాయలు కొనుగోలు చేసే మహిళలపై విరుచుకుపడింది. 9 మందిపై దాడి చేసి గాయపర్చింది. కవ్వాల గ్రామానికి చెందిన ఉప్పునీటి మల్లమ్మ, కొత్తూరిపల్లి గ్రామానికి చెందిన నాగరాజు అనే బాలుడిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి



కుక్కల దాడిలో గాయపడిన గొర్రెలు

జన్నారం: మండలంలోని పొన్కల్ గ్రామ పంచాయతీ పరిధిలో గల లింగయ్యపల్లి గ్రామం గొట్ల మల్లయ్యకు చెందిన గొర్రెల మందపై కుక్కలు దాడి చేసి రెండు గొర్రెలను హతమార్చాయి. కుక్కల దాడిలో పలు గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. వాటిని స్థానిక ప్రభుత్వ వెటర్నరీ అధికారి పంచనామా నిర్వహించినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించాలని వారు కోరారు.

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి..



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ జాన్ వెస్లీ



సమావేశంలో పాల్గొన్న జిల్లాలోని సీఐలు, ఎస్సైలు

మంచిర్యాల టౌన్: పోలీస్ స్టేషన్లలో నమోదైన పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంచిర్యాల డీసీపీ జాన్ వెస్లీ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో మంగళవారం జిల్లాలోని ఏసీసీలు, సీఐలు, ఎస్సైలతో నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. ఫిర్యాదుదారులకు సంబంధించిన విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేర రహిత జిల్లాగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వార్డుల్లో, గ్రామాల్లో జనమైత్రి పోలీసు అధికారుల పనితీరు మరింతగా మెరుగు పడాల్సిన అవసరం ఉందని, కేసులు పోలీస్ స్టేషన్ వరకు రాకుండా అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదైన రికార్డులను జాగ్రత్తగా భద్రపర్చాలని పేర్కొన్నారు. పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని పెంపొందించే విధంగా వ్యవహరించాలని సూచించారు. జనమైత్రిలో భాగంగా ప్రజలకు చేరువ కావాలని డీసీపీ అన్నారు. అనంతరం ప్రతి పోలీస్ స్టేషన్‌లోని కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల విషయంలో సంబంధిత ఎస్సైలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ కేసుల పరిశోధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

ఈ సమావేశంలో స్థానిక ఏసీపీ చెన్నయ్య, జిల్లాలోని సీఐలు సుధాకర్, నారాయణ్‌నాయక్, ఎస్సైలు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ వల్ల రోడ్డునపడతాం

కేంద్ర మంత్రి దత్తాత్రేయకు వ్యాపారుల వినతి



కేంద్ర మంత్రి దత్తాత్రేయకు విన్నవిస్తున్న వ్యాపారులు

మందమర్రి: మందమర్రి పట్టణంలో జాతీ య రహదారి విస్తరణలో భాగంగా వ్యాపార సముదాయాలు, నివాస గృహాలు కోల్పోతున్నామని, విస్తరణ పనులను నిలిపివేయాలని కోరుతూ బైపాస్‌రోడ్ సాధన కమిటి నాయకులు మంచిర్యాల బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయను హైదరాబాద్‌లో కలిశారు. ఈ మేరకు వారు మంగళవారం ఇక్కడ విలేకరులకు పంపిన ఒక ప్రకటనలో మంత్రికి రోడ్డు వెడల్పు వల్ల జరుగుతున్న నష్టాలను, సాదక బాధలను వివరించామన్నారు. పట్టణంలో రహదారి వెడల్పు వల్ల దుకాణ సముదాయాలు, గృహాలు పూర్తిగా నేలమట్టం కానున్నాయని మంత్రికి మొరపెట్టుకున్నారు. గతంలో రోడ్డు విస్తరణ వల్ల పెద్ద మొత్తంలో నష్టపోయామని తెలిపారు. రోడ్డుకు రెండు వైపులా 75 ఫీట్లు జాతీయ రహదారి పనులు చేపడితే తమ బతుకులు రోడ్డున పడతాయన్నారు. దీనిపై పునరాలోచన చేయాలని మంత్రిని మొరపెట్టుకున్నట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో దోమల పోచయ్య, ముఖేష్ ఉపాధ్యాయ, డాక్టర్ జనార్దన్, రాజమౌళి, లక్ష్మణ్ రావు, జైన శ్రీదర్, నగేష్, చంద్రకాంత్, ఎం రమేష్ తదితరులు ఉన్నారు.

మోటారు సైకిల్ ఢీకొని ఒకరికి గాయాలు



గాయపడ్డ రంజిత్

కౌటాల: మండలంలోని వీర్దండి- గుండాయిపేట గ్రామాల మధ్య మంగళవారం మోటారు సైకిల్ ఢీకొని లేగదూడ మృతి చెందగా ద్విచక్ర వాహనదారుడు రంజిత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రంజిత్ తమ బంధువులను కలిసేందుకు తుమ్మిడిహెట్టికి వెళ్తూ అటుగా వస్తున్న కొండగుర్లె ఆనంద్‌కు చెందిన లేగదూడ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. రంజిత్‌కు తీవ్ర గాయాలు కాగా కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు.

తల్లిపాలే అమృతం

జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు

లింగాపూర్: తల్లిపాలే అమృతమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తల్లిపాలే బిడ్డకు ఎంతో మేలన్నారు. పుట్టిన బిడ్డకు గంట లోపు తల్లిపాలు తాగించడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. సీడీపీఓ ప్రభావతి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంగా భావించాలన్నారు. గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలని, రక్తహీనతకు గురికాకుండా ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్, సూపర్‌వైజర్ లైల, పెంటమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయ, నర్మద, శీల, కళాబాయి, సంధ్యారాణి, వనిత, అనిత, దనమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

కాగజ్‌నగర్	9666395085	బెజ్జూరు	9440346914
కాగజ్‌నగర్ టౌన్	7989304350	చింతలమానేపల్లి	8374310141
కాగజ్‌నగర్ రూరల్	9985444423	కౌటాల	9440211194
సిర్పూర్(టి)	9985539180		

వారసంత భూముల ఆక్రమణపై సర్వే


సర్వే నిర్వహిస్తున్న సర్వే అధికారులు

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని సర్వే నెం.538లో గల వారసంతకు సంబంధించిన 8.35 ఎకరాల భూమి ఆక్రమించుకున్నట్లు చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్ ఆదేశాలతో మంగళవారం ఆసిఫాబాద్ డిప్యూటీ సర్వేయర్ పాయక్ అలీ, మండల సర్వేయర్ శ్రీనివాస్, ఈఓ సంతోష్‌కుమార్‌లు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సర్వేయర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ లేఅవుట్ ప్రకారం సర్వే నిర్వహించామని, నివేదికను కాగజ్‌నగర్ ఆర్డీవో రమేష్‌బాబుకు సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పోశెట్టి, సర్పంచ్ కీజర్ హుస్సేన్, ఉపసర్పంచ్ తోట మహేష్, బిల్ కలెక్టర్ సునీల్, సిబ్బంది ఉన్నారు.

రూరల్ సీఐ ప్రసాద్‌రావు బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ ప్రసాద్

కాగజ్‌నగర్ రూరల్: కాగజ్‌నగర్ రూరల్ సీఐగా ఎన్.ప్రసాద్‌రావు మంగళవారం బాధ్యతలు స్వీ కరించారు. ఇది వరకు కాగజ్‌నగర్ రూరల్ సీఐ గా బాధ్యతలు నిర్వహించిన రమేష్‌బాబు బదిలీపై వరంగల్ వెళ్లడంతో ఆయన స్థానంలో వాంకిడిలో సీఐగా విధులు నిర్వహించిన ప్రసాద్‌రావు కాగజ్‌నగర్ రూరల్ సీఐగా విధులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, గ్రామస్థులు సహకరించాలని కోరారు. ఏ సమస్య తలెత్తినా నేరుగా తమను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ రావును కాగజ్‌నగర్ రూరల్ ఎస్సై రాజేష్, పెంచికల్‌పేట ఎస్సై ప్రభాకర్‌లు కలిసి పుష్పగుచ్ఛాలను అందించారు.

కేంద్ర మెరిట్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థి కిరణ్ ఎంపిక



బెజ్జూరు : బెజ్జూరు మండలంలోని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివిన కామెర కిరణ్ కేంద్ర మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ సుమన్ పేర్కొన్నారు. గత ఏడాది ఇంటర్ వార్షిక పరీక్షల్లో 857 మార్కులు సాధించడంతో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇచ్చే స్కాలర్ షిప్‌కు ఎంపిక కాగా డిగ్రీలో ఏడాదికి రూ.10వేలు, పీజీలో ఏడాదికి రూ.20 వేల చొప్పున ఉపకార వేతనాలను అందనుండడంతో అధ్యాపకులు ప్రశాంత్, సునీత, నాగరాజు, ప్రవీణ్ తదితరులు అభినందించారు.

ఘనంగా వర్షవాస్ కార్యక్రమం

చింతలమానెపల్లి : చింతలమానెపల్లి మండలంలోని బాబాసాగర్ గ్రామంలో మంగళవారం ఘనంగా వర్షావాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆషాడ పౌర్ణమి నుంచి 90 రోజులు వర్షవాస్ బౌద్ధ ధర్మం ఉపవాసం ఉండి ప్రతి గ్రామంలో బౌద్దలు, మహార్‌లు వర్షవాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం ఉపాసకులు చరణ్, పంచశీల్, బౌద్ధ ధర్మ వందనాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షుడు రాంటెంకి శ్రీహరి, బండు, లక్ష్మణ్, విఠల్, గోపిదాస్, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

కౌటాల : మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రంలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సాదీక్ మియా తెలిపారు. కౌటాల, చింతలమానెపల్లి, బెజ్జూరు, పెంచికలపేట, దహెగాం, కాగజ్‌నగర్, సిర్పూర్(టి) మండలాల వినియోగదారులు తమ సమస్యలను ఈ వేదిక దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కారం జరుగుతుందన్నారు. ఈ వేదికకు తెలంగాణ ఉత్తర వేదిక సంస్థ చైర్మన్ ఎంఎ షరీఫ్, రామకృష్ణ(టెక్నికల్), కిసాన్ మెంబర్ (ఫైనాన్స్) రమణతో పాటు అధికారులు పాల్గొనున్నట్లు తెలిపారు.

అంబాజీరావ్‌కు కుమరం భీం అవార్డు

జైనూర్: మండలంలోని మార్లవాయికి చెందిన కనక అంబాజీ రావుకు ప్రభుత్వం రాష్ట్ర స్థాయి కుమరం భీం అవార్డును బహూకరించింది. అంబాజీరావ్ ఆదివాసుల సంస్కృతి పరిరక్షణ, సామాజిక సేవలలో పాలు పంచుకుంటున్నందున కుమరం భీం అవార్డును మంగళవారం కనక అంబాజీరావు అందుకున్నారు. రాష్ట్ర స్థాయి అవార్డు లభించడం పట్ల ఆదివాసీలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేసిన ఉపాధ్యాయులు

కౌటాల: తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఎఫ్ఎస్ ఎస్టీటీయూ అధ్యక్షుడు చరణ్‌దాస్ మాట్లాడు తూ ఉద్యోగికి పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని, అది ప్రభుత్వం పెట్టే భిక్ష కాదన్నారు. రాష్ట్రంలో 1.20 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాల భద్రతపై ప్రభుత్వం ఆందోళనకు గురి చేస్తోందని పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇటీవల మృతి చెందిన, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయ కుటుంబాల గ్రాట్యూటీ లేక, పీఎఫ్ రాక, పెన్షన్ అందక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్సీఎస్టీఈయూ రాష్ట్ర సహాయ అధ్యక్షుడు కేశవ్, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజకమలాకర్‌రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆగాచారి, డీటీఎఫ్ నాయకులు దుర్గం మోహన్, యూటీఎఫ్ కార్యదర్శి అబ్దుల్‌ఖమర్, పోచయ్య, కౌటాల మండలాధ్యక్షుడు రైస్‌అహ్మద్, మల్లాగౌడ్, రాజేశ్వరి, రమేష్, శ్రీనివాస్, జ్ఞానేష్, మహేందర్, నవీన్, వెంకటేశ్వర్లు, లూర్దయా, పరమశివ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.


బెజ్జూర్‌లో వినతి పత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు


సిర్పూర్(టి) ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

బెజ్జూరులో..

బెజ్జూరు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఉపాధ్యాయులు వినతి పత్రాన్ని అందజేశారు. ఉమ్మ డి రాష్ట్రంలో 2004లో నియమించిన ఉపాధ్యాయులు అసమానతకు గురవుతున్నారని దీంతో సీపీఎస్‌ను రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని కోరు తూ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అం దజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజన్న, అంజుం సోహెల్, దుర్గయ్య, కిరణ్‌కుమార్, వినోద్‌కుమార్, రవి, రాజేశం, సత్తన్న, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానెపల్లిలో...

చింతలమానెపల్లి: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తూ మంగళవరాం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ మృ త్యుంజయ్‌కి అందజేశారు. ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ పొందడం ఉద్యోగి హక్కు అని అది పాలక దయాదాక్షిణ్యాలతో ఇచ్చే భిక్ష కాదని ప్రభుత్వాల తీరుపై మండిపడ్డారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం పదవీ విరమణ ఉద్యోగులకు సామాజిక బాధ్యత కల్పించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్టీటీయూ జిల్లా అధ్యక్షుడు చరణ్‌దాస్, రాష్ట్ర సహ అధ్యక్షుడు జాడి కేశవ్, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాజ్‌కమలాకర్‌రెడ్డి, ఆ సంఘం నాయకులు దుర్గం మోహన్, అబ్దుల్ కమర్, పోచయ్య, మహేందర్, అశోక్‌కుమార్, నవీన్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి)లో..

సిర్పూర్(టి): సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల మండలాధ్యక్షుడు జాఫర్ అహ్మద్, ఉపాధ్యక్షుడు చారి, కార్యదర్శి నందారాం, సభ్యులు రమేష్, అనీల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకలు, బ్యాగులు పంపిణీ


విద్యార్థులకు పలకలు, బ్యాగులు పంపిణీ చేసిన ఎంఎస్‌ఎఫ్ నాయకులు

కాగజ్‌నగర్ టౌన్: పట్టణంలోని రిక్షా కాలనీలో గల ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, ముస్లిం స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకలు, స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ముత్తహీర్ హుస్సేన్, కార్యదర్శి అర్షద్ అలీ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు చేయూతనందించాలనే ఉద్దేశ్యంతో పుస్తకాలు, పలకలు, బ్యాగులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎండి.సమీర్, కో కన్వీనర్ ఎండి. అలీం, జాకీర్, ఎండి. గఫార్, సలీం, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో రక్షా బంధన్

దహెగాం : మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల, పోలీసు స్టేషన్, తహసీల్దార్ కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. సోదరీసోదరుల ప్రేమకు ప్రతీక అయిన రక్షా బంధన్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు అల్గం మల్లేష్, ప్రధాన కార్యదర్శి దుర్గం దేవీదాస్, ఉపాధ్యక్షుడు శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.


రాఖీలు కడుతున్న బీజేపీ నాయకులు

మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

వాంకిడి: మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ మల్లికార్జున్ సూచించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో హరితహారంపై ఈజీఎస్, వీఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాఖవారిగా మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని పంపిణీ చేసిన మొక్కలను సంరక్షించే విధంగా అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, ఇళ్ళల్లో, రోడ్డుకు ఇరువైపుల నాటిన మొక్కలకు రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ మల్లయ్య, వీఆర్ఓలు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

రెబ్బెన: గోలేటీ టౌన్‌షిప్‌కు చెందిన బెటర్ యూత్ బెటర్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రెబ్బనలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడురంజిత్, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, ప్రధానకార్యదర్శి అజయ్, రవీందర్, వెంకటేష్, తిరుపతి, సాయికిరణ్ పాల్గొన్నారు.

హలో.. హలో..

కాగజ్‌నగర్ కార్యాలయాల ఫోన్ నంబర్లు

రెవెన్యూ కార్యాలయం	: 08738-238172
ఎంపీడీఓ కార్యాలయం	: 08738-238109
సబ్ ట్రెజరరీ కార్యాలయం	: 08738-238745
ఎక్సైజ్ కార్యాలయం	: 08738-238139
అటవీ శాఖ కార్యాలయం	: 08738-238083
అటవీ డివిజన్ కార్పొరేషన్	: 08738-238136
ట్రాన్స్‌కో	: 08738-238014
ఈ-సేవ	: 08738-235949
ఎస్‌డీఓటి	: 08738-238099
తంతి తపాల	: 08738-238013
వ్యవసాయ మార్కెట్ కమిటీ	: 8738-238090
డివిజనల్ పోలీసు కార్యాలయం	: 08738-238144
సర్కిల్ కార్యాలయం	: 08738-238777
పోలీసు స్టేషన్	: 08738-238033
ఎస్‌బీహెచ్	: 08738-238012
ఆంధ్రాబ్యాంకు	:08738-238008
ఆంధ్రాబ్యాంకు(కోసిని)	: 08738-238168
దక్కన్ గ్రామీణ బ్యాంకు	: 08738-238181
దక్కన్ గ్రామీణ బ్యాంకు పెట్రోల్ పంపు:	08738-236181
ఏడీసీసీ బ్యాంకు	: 08738-238124
రైల్వే ఎంక్వైరీ	:08738-238717, 139
బస్టాండు	: 7382925039

'కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేయాలి'

రెబ్బెన: ఉపాధ్యాయులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ రమేష్‌గౌడ్‌కు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.హన్మంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం సామాజిక భద్రతగా ఇస్తున్న పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు కంట్రి బ్యూటరీ పెన్షన్ విధానాన్ని తీసుకు వచ్చారని ఆరోపించారు. దీంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని, పాత పెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు విజయ్‌రావు, సతీష్, అంజయ్య, మోతీరావ్ తదితరులు పాల్గొన్నారు.


రెబ్బెనలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు


సిర్పూర్(యు)లో వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

కెరమెరిలో...

కెరమెరి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని కోరుతూ తహసీల్దార్ రాజేశ్వరికి మంగళవారం ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు. సీపీఎస్ విధానం వల్ల భవిష్యత్‌లో ఉద్యోగుల మనుగడ ప్రశ్నార్థకమయ్యే పరిస్థితులు ఉన్నాయన్నారు. సెప్టెంబర్ 1న ఉద్యోగ విద్రోహ దినంగా పాటించాలన్నారు. ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్‌లో తలపెట్టిన బహిరంగ సభకు ఉద్యోగులందరు భారీ ఎత్తున తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాదవ్ రవీందర్, శ్రీనివసాస్, రాజు, మేఘన, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్‌లో..

లింగాపూర్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీఎస్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేందర్ అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని ప్రభుత్వం పునరుద్ధరించాలన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులు దినేష్‌కుమార్, జె.శ్రీకాంత్, సభ్యులు ఉన్నారు.

వాంకిడిలో..

వాంకిడి: ఉద్యోగులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం(సీపీఎస్)ను రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకుడు ఊశన్న కోరారు. మంగళవారం సీపీఎస్ పథకం రద్దు చేయాలని కోరుతూ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంట్రిబ్యూటరి పెన్షన్ పథకం వల్ల ఉద్యోగస్థులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందన్నారు. ఈ పథకంలో ఫండ్ మెనేజర్లకు నికరంగా నిధులు జమ చేయబడుతున్నాయని ఇందులో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రిటైర్‌మెంట్ తరువాత పెన్షన్ చెల్లింపునకు గ్రాట్యూటీ లేకుండా పోతుందని ఆయన పేర్కొన్నారు. పెన్షన్ పొందటం ఉద్యోగి హక్కు అని సుప్రీంకోర్టు 1982లో తీర్పు ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కంట్రిబ్యూటరి విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ మల్లికార్జున్‌కు వినతీపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు చైతన్య, వినోద్, పోచిరాం, విఠ్ఠల్, తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(యు)లో..

సిర్పూర్(యు): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు తహసీల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ ఉమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడావి రమేష్ మాట్లాడుడారు.

ఈ కార్యక్రమంలో టీటీఎఫ్ జిల్లా నాయకుడు వెంకటేశ్వర్‌రావు, టీఆర్‌పీఆర్టీయూ నాయకుడు శ్రీకాంత్, డీటీఎఫ్ నాయకులు ఆత్రం ఆనంద్‌రావు, మెస్రం నాగోరావు, మనోజ్, విలాస్, పాండురంగ్, రాయిసెంట్ సర్‌మేడి భీంరావు, తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి'

ఆసిఫాబాద్‌రూరల్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ చంపాలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు పట్టణంలోని ప్రధాన వీధులు, అంబేద్కర్‌చౌక్, తహసీల్దార్ కార్యాలయం మీదుగా బాలికల గురుకుల పాఠశాల వరకు ర్యాలీ ఉంటుందని, ఆదివాసీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు.


సిర్పూర్(యు)లో పోస్టర్లను విడుదల చేస్తున్న ఆదివాసీ సంఘం నాయకులు

ఆసిఫాబాద్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని నిర్వహణ కమిటీ చైర్మన్ పుర్క మాణిక్‌రావు ఒక ప్రకటనలో కోరారు. పట్టణంలోని రాయ్‌సెంటర్ భవన సమీపంలో ప్రత్యేక పూజలు, జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సిర్పూర్(యు): ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను విజయవంతం చేయాలని ఆదివాసీ సంఘాలు నాయకులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో వారు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ పోస్టర్లను విడుదల చేశారు. ఉట్నూర్‌లో నిర్వహించే కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్రం భీంరావు, శంకర్, పాం దురంగ్, మారుతి, భుజంగ్‌రావు, ఆత్రం ఆనంద్‌రావు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం

సిర్పూర్(యు): మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సిర్పూర్(యు) పోలీసుల అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రాథమిక పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తామన్నారు. అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

'ఆదివాసీలు అన్ని రంగాలలో వెనుకబడ్డారు'

ఆసిఫాబాద్‌రూరల్: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు కావస్తున్నా ఆదివాసీలు మాత్రం అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నట్లు ఎంఎస్పీ జాతీయ ఉపాధ్యక్షుడు రజీహైదర్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎంతో వెనుకబడి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంఘాల నాయకులు నైతం బొజ్జిరావు, మారు, రామయ్య, గుండయ్య, శ్రీనివాస్,బీసీ సంఘం నాయకులు మొండయ్య, చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆసిఫాబాద్: మండలంలోని తుంపెల్లి గ్రామ పంచాయతీ భవానీనగర్ గ్రామానికి చెందిన రైతు అజ్మీర వెంక్యా సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం టీఆర్ఎస్ యూత్ నాయకులు రితీష్ రాథోడ్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఎండీ నిజాం, గోపాల్‌నాయక్, చిన్న, సాజీద్, ఎండీ ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాలలో రక్షాబంధన్

లింగాపూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని విద్యార్థులు రక్షాబంధన్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాజు, ఉపాధ్యాయులు మేఘనాథ్, లక్ష్మికాంత్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.


రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థులు

ఈపీ ఆపరేటర్ల బదిలీల కౌన్సెలింగ్

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియా గోలేటీ టౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో మంగళవారం ఏరియా జనరల్ మేనేజర్ రవిశంకర్ ఆధ్వర్యంలో ఈపీ ఆపరేటర్ల బదిలీలకై కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియారిటీ ప్రాతిపదికన బదిలీల ప్రక్రియ ముగించినట్లు డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కొండయ్య, ఏరియా ఇంజనీర్ రామారావ్, డీవైపీఎంలు సుదర్శన్, రామశాస్త్రీ, ఐఈడీ యోహన్ తదితరులు పాల్గొన్నారు.

'అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి'

వాంకిడి: ప్రభుత్వ వైద్యశాలకు మంజూరైన అంబులెన్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ గందం శ్రీనివాస్ కోరారు. పవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యశాలకు అందించిన అంబులెన్స్‌ను ఎంపీపీ దుర్గం ఆర్తికతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలకు పవర్ ఫౌండేషన్ సంస్థ ద్వారా అంబులెన్స్‌లను అందించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డా.అజయ్, వైద్యాధికారిణి అప్సానా, పవర్ ఫౌండేషన్ సూపర్‌వైజర్ రత్నాకర్, టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.


అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్, ఎంపీపీ

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కోవ లక్ష్మి


టీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే కోవలక్ష్మి

ఆసిఫాబాద్ రూరల్: అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. మంగళవారం వాంకిడి మండలంలోని గ్రామానికి చెందిన ముస్లింలు వాంకిడి పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కళ్యాణలక్ష్మి పథకాన్ని గతంలో ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే వర్తించేదని, ప్రస్తుతం బీసీలకు కూడ ఈ పథకాన్ని అందజేస్తోందన్నారు. గతంలో ఇచ్చే రూ.51 వేలకు గాను ప్రస్తుతం రూ.75 వేలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గానికి 1200 ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంధం శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ రమేష్, వాంకిడి పార్టీ మండల ఆధ్యక్షుడు డాక్టర్ ఆజయ్, ఎంపీటీసీ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ జేఏసీ కార్యవర్గం

ఆసిఫాబాద్: మండలంలోని పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో యూత్ జేఏసీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని స్థానిక రోజ్‌గార్డెన్‌లో సమావేశం నిర్వహించి కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షుడిగా వైరగాడే ప్రతాప్, మండలాధ్యక్షుడిగా హనుమండ్ల సాయికృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎస్.యాదవ్, ఎం.వినోద్, సతీష్, అమర్, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, సహాయ కార్యదర్శులుగా నాందేవ్, వినీత్, రవి, రాకేష్, కోశాధికారిగా సుశీల్‌కుమార్, ప్రచార కార్యదర్శిగా రాజ్‌కుమార్, సభ్యులుగా సమీర్, రాందాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పలు అంశాలపై చర్చించి, సేవా కార్యక్రమాలను విస్తృతం చేసేందుకు తీర్మానాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

'త్వరలో వడ్డెర్‌గూడ గ్రామ సమస్యలు పరిష్కారం'

జైనూర్: అడ్డెసర్ గ్రామ పంచాయతీలోగల వడ్డెగూడ గ్రామస్థుల సమస్యలు సత్వరమే పరిష్కరిస్తామని గ్రంథాలయ చైర్మన్ యాదవ్‌రావు అన్నారు. మంగళవారం ఆయన గ్రామాన్ని సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఇందులో భాగంగా మురికి కాలువలు లేక దుర్వాసన నెలకొందని దీని మూలంగా వ్యాధులు ప్రబలుతున్నట్లు గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాడి రవీందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కుష్ఠు, బోదకాలు వ్యాధులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న లెప్రా సోసైటీ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ హాకీం చావ్లా

బెజ్జూరు : మండలంలోని కుశ్నపల్లిలో మంగళవారం హైదరాబాద్ లెప్రా సోసైటీ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ హాకీం చావ్లా ఆధ్వర్యంలో కుష్ఠు, బోధకాలు వ్యాధులపై అవగాహన కల్పించారు. కుష్ఠు వ్యాధికి మందులను సక్రమంగా వాడితే అంగవైకల్యం నుంచి రక్షించుకోవచ్చన్నారు. గ్రామంలో రోగులకు సక్రమంగా మందులు సరఫరా అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులు, పాదరక్షలు పంపిణీ చేస్తోందని, దీనిని వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం బెజ్జూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లెప్రా స్టేట్ కోఆర్డినేటర్ సత్యరాజు, ప్రాజెక్టుఆఫీసర్ రామానుజచారి, బ్లాక్ హెల్త్ కోఆర్డినేటర్ రామకృష్ణరెడ్డి, సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ



ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేస్తున్న ఏటీడీఓ శ్రీనివాస్‌రెడ్డి

బెజ్జూరు : బెజ్జూరు, సోమిని గ్రామాల్లోని ఆశ్రమ పాఠశాలలను మంగళవారం కాగజ్‌నగర్ ఏటీడీఓ శ్రీనివాస్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని, వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు పార్థిరాం, రాజారాం తదితరులు ఉన్నారు.

నేడు కాగజ్‌నగర్‌కు కోదండరామ్ రాక

కాగజ్‌నగర్ టౌన్ : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక పద్మశాలి భవనంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ప్రొఫెసర్ కోదండరాం రానున్నట్లు గోండ్వానా ఆదివాసీ కోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సోయం చిన్నయ్య, సహాయ కార్యదర్శి బోయినె అశోక్, ప్రచార కార్యదర్శి అశోక్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథులుగా ప్రొఫెసర్ కోదండరాంతో పాటు ప్రొఫెసర్లు ఈసం నారాయణ, ఊకె రామకృష్ణ, సుజాత, గోండు లిపి పరిశోధకులు ప్రొఫెసర్ తిరుమల్‌రావ్, కొమరంభీం సినిమా నిర్మాత, హీరో భూపాల్, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు గురిజాల రవీందర్‌రావు, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయన్న హాజరవుతున్నాట్లు వారు పేర్కొన్నారు. ఈ బహిరంగ సభలో అటవీ హక్కుల చట్టం అమలుపై చర్చించనున్నట్లు వారన్నారు. ప్రజాస్వామ్యవాదులు, ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ సబ్ డివిజన్ పరిధిలోని కౌటాల మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు కాగజ్‌నగర్ టీఎస్ ఎన్‌పీడీసీఎల్ డీఈఈ వాసుదేవ్, ఏడీఈ బాలక్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం గం.10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు నిర్వహించే ఈ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికకు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ ఎంఏ షరీఫ్‌తో పాటు ఉన్నతాధికారులు రామక్రిష్ణ, కిషన్, రమణ తదితరులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు. ఈ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

'స్వచ్ఛ'తకు 'మచ్చ'

కాగజ్‌నగర్: పట్టణాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ మున్సిపాలిటీ పథకాన్ని ప్రవేశపెట్టింది. కొందరు దళారులు, ద్వితీయ శ్రేణి నాయకులు, అధికారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇదివరకే ఉన్న మరుగుదొడ్లను పూతలు వేసి కొత్తవాటిగా రికార్డుల్లోకి ఎక్కిస్తున్నారు. లబ్ధిదారుల పేరిట మంజూరైన నిధులను స్వాహా చేస్తున్నారు. మరికొన్ని చోట్ల అర్ధాంతరంగా పనులు నిలిచిపోయినా.. పూర్తి అయినట్టు పేర్కొంటున్నా బిల్లులు డ్రా చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయం అధికారుల దృష్టికి వచ్చింది. ఇలాంటివి వందకు పైనే ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు కొద్దిరోజులు అధికారులు పరిశీలన జరుపుతుండడంతో ఒక్కొక్కటిగా అక్రమాలు వెలుగుచూస్తున్నాయి.



అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఓడీఎఫ్ అధికారి మల్లారెడ్డి,సిబ్బంది

అనాలోచిత నిర్ణయాలతోనే...

కాగజ్‌నగర్ మున్సిపాల్టీకి ఏడాది క్రితం రూ.2.20 కోట్ల నిధులు కేటాయించారు. ఈ నిధులతో ఇంటింటా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఒక్కో మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారునికి రూ.12వేల కేటాయించేందుకు ఏర్పాట్లు చేశారు. తొలుత దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా వచ్చిన సమయంలో అన్నింటిని కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. దరఖాస్తులు దారులు ఎవరు..? దరఖాస్తులుదారులు కట్టుకునే స్థాయిలో ఉన్నారా..? అసలు వాస్తవంగా అవసరం ఉందా..? అనే కోణంలో ఏమ్రాతం అధికారులు క్షేత్ర స్థాయి సర్వేలు చేయకుండానే ఆన్‌లైన్ నమోదు చేయటంతో దరఖాస్తు దారులందరికి స్వచ్ఛ మున్సిపాలిటీ పథకం కింద ఎంపిక చేశారు. ఈ ప్రక్రియలో కొంత మంది దళారులు, ద్వితీయ స్థాయి కేడర్ నాయకులు చక్రం తిప్పి లబ్ధిదారుల నుంచి మొదటి బిల్లులు డ్రా చేయించారు. ఈ ప్రక్రియ పూర్తిగా కాగానే మరో మూడు నెలల్లో కూడా పాతవాటికే కొత్తగా నిర్మించినట్టు సృష్టించి తప్పుడుగా నమోదు చేయించి బిల్లులు డ్రా చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రధానవార్డుల్లో ఈ దందా బాహాటంగానే జరిగినట్టు ఆరోపణలున్నాయి. ఇప్పటివరకు మున్సిపాల్టీలో 2672 దరఖాస్తులు చేసుకోగా, ఇందులో 500 మేరకు పూర్తికావాల్సి ఉంది. అధికారులు ప్రాథమికంగా సర్వేలో చేసిన వాటిలో ఒక్కొక్కటి క్రమంగా అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. మొదటి బిల్లులు తప్పుడుగా చూపించి కొంత మంది దరఖాస్తు దారులు బిల్లులను డ్రాచేశారు. పూర్తిస్తాయిలో మరుగుదొడ్ల నిర్మాణం చేయకుండా అలాగే వదిలేశారు. అయితే ఇప్పుడు ఈ స్కీం ముగుస్తుండగా, ఇంటింటా అధికారులు తిరుగుతుండటంతో అసలు విషయం బయటికి వస్తోంది. కొంత మంది లబ్ధిదారులు ఖాళీ స్థలాల వద్ద రింగులు వేసినట్టు చూయించి బిల్లులను డ్రా చేశారు. ఎంత మంది లబ్ధిదారులు అసలు నిర్మాణాలు చేపట్టారన్నది ఇంకా సమస్య కొలిక్కి రాలేదు.

సమగ్ర విచారణతో మరిన్ని వెలుగులోకి..

మరుగుదొడ్ల నిర్మాణంలో పూర్తిస్థాయి విచారణ జరిపితే అక్రమాలు బయటకువచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. కొన్ని వార్డుల్లో దళారులు, బ్రోకర్లు, ద్వితీయ శ్రేణి నాయకుల హస్తం ఇందులో ఉన్నట్టు ఆయా వార్డుల్లోని ప్రజలు బాహాటంగా ఆరోపిస్తున్నారు. బిల్లులన్నీ లబ్ధిదారుని ఎకౌంటులోనే నేరుగా పోవటం, అంతకు ముందే తమ వారి వాటాలు ముందస్తుగానే అడ్వాన్సు రూపేణ వసూలు చేసినట్టు సమాచారం. అయితే ప్రభుత్వ ఆశయాన్ని నీరు గార్చే ప్రయత్నం చేసిన వారందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పలువురు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

టార్గెట్ పూర్తయ్యాక చర్యలు

- మల్లారెడ్డి, ఓడీఎఫ్ అధికారి



కాగజ్‌నగర్ మున్సిపాల్టీకి ఇచ్చిన లక్ష్యం చేరుకోవాలంటే ఇంకా 500 మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియ పూర్తి కాగానే.. మళ్లీ ఎంత మంది లబ్ధిదారులున్నారో..? ప్రతి ఒక్క వాటిపై కూలంకుశంగా విచారణ జరిపే అవకాశం ఉంటుంది. దీంతో అక్రమా ర్కుల బాగోతం అంతా బయటపడే అవకాశాలున్నా యి. త్వరలోనే వ్యక్తిగత మరుగుడొడ్ల నిర్మాణాలను పరిశీలించేందుకు ఢిల్లీనుంచి బృందం సభ్యులు కూడా పరిశీలించనున్నారు.

అర్ధాకలితో చదువులు

- మధ్యాహ్న భోజనానికి బియ్యం సరఫరా కాలేదంటున్న నిర్వాహకులు

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఇబ్బందులు - పట్టించుకోని అధికారులు



డబ్బా గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల

చింతలమానెపల్లి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వారం రోజుల నుంచి అందక విద్యార్థులు అర్ధాకలితో చదువులు కొనసాగించాల్సిన దుస్థితి నెలకొన్నది. మండలంలోని డబ్బా, గూడెం, చింతలమానెపల్లి తదితర గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాల్సి ఉన్నా ఇప్పటి వరకు బియ్యం సరఫరా లేదన్న కారణంతో విద్యార్థులను మధ్యాహ్నం వేళల్లో తమ తమ ఇళ్లకు పంపిస్తున్నారు.

పరగడుపున పాఠశాలకు..

చాలా మంది విద్యార్థులు ఉదయం 9 గంటలకు పాఠశాలలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు హడావుడిగా పాఠశాలకు పరుగులు పెట్టుకుంటూ మధ్యాహ్నం పాఠశాలలోనే దిండామని అనుకుని వస్తారు. కానీ వారికి మధ్యాహ్న భోజనం అందక విద్యార్థులు అర్ధాకలితోనే చదువులు కొనసాగిస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. మరి కొందరు విద్యార్థుల తమ తమ ఇళ్లలో భోజనం చేసి వస్తున్నారు.

ఇదీ మెనూ..

సోమవారం ఉడికించిన కోడిగుడ్డు, అన్నం, సాంబార్, మంగళవారం కూరగాయలతో భోజనం, బుధవారం అన్నం, పప్పు, ఆకుకూరలు, గుడ్డు, గురువారం సాంబార్, పప్పు, భోజనం, శుక్రవారం కోడిగుడ్లు, కూరగాయలు, శనివారం పప్పు, కూరగాయలు అందించాలి. వారం రోజుల నుంచి పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందడం లేదని ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకు రాగా మండల విద్యాధికారి సోమయ్యను ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులో లేరు. తహసీల్దార్ ప్రకాష్‌ను వివరణ కోరగా సాయంత్రంలోగా బియ్యాన్ని అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తామని తెలిపారు.

ఇంటికి వెళ్లి భోజనం చేసి వస్తున్నాం

- తులసీదాస్, 10వ తరగతి



వారం రోజుల నుంచి పాఠశాలలో భోజనం పెట్టక పోవడంతో ఇంటికి వెళ్లి తిని వస్తున్నాం. దీంతో సమయం వృధా అవుతుంది. అధికారులు చర్యలు తీసుకుని మధ్యాహ్న భోజనం అందేలా చూడాలి.

టిఫిన్ బాక్స్ తీసుకొస్తున్నాం


- మౌనిక, 10వ తరగతి



రోజూ టిఫిన్‌బాక్స్ ఇంటి నుంచే తీసుకొస్తున్నాం. పాఠశాలలకు బియ్యం సరఫరా కాలేదని వంట చేయడంలేదు. మధ్యాహ్ననానికి ఇంటివద్ద అన్నం సిద్ధం చేయకుంటే మధ్యాహ్నం ఉపవాసం ఉండాల్సిన పరిస్థితి.

ఉన్నతాధికారులకు విన్నవించాం

- అరుణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు



సమస్యను ఎంఈఓ, తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లాం. ఎప్పుడు చెప్పినా రెండు రోజుల్లో బియ్యం వస్తాయంటారు. జూన్, జులై, ఆగస్టు నెలల సరఫరా కావాలి. బియ్యాన్ని అప్పుగా తెచ్చి భోజనం అందించాం.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'గంగపుత్రులను ఎస్టీ జాబితాలో చేర్చాలి'

నస్పూర్ : గంగపుత్రులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ కేంద్ర మంత్రులు సాధ్వీ నిరంజన్ జ్యోతి, పెన్సిన్ కులాపికి తెలంగాణ గంగపుత్ర సంఘం మంచిర్యాల జిల్లా నాయకులు సోమవారం ఢిల్లీలో కలిసి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని విన్నవించారు. దేశంలోని 15 రాష్ట్రాల్లో గంగపుత్రులు ఎస్సీలుగా, నాలుగు రాష్ట్రాల్లో ఎస్టీలుగా కొనసాగుతున్నారని వివరించారు. గతంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆనాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి సెప్టెంబర్ లో మత్స్యకారులను ఎస్టీలుగా గుర్తించాలని తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక ఇచ్చారన్నారు. అప్పటి నుంచి అది పెండింగ్‌లోనే ఉండిపోయిందని, దేశంలోని మిగతా రాష్ట్రాల్లో దశల వారీగా జాబితాలను మార్చినప్పటికీ తమకు ఎస్సీలో కాని, ఎస్టీలో కాని ఎందులోనూ చోటు దొరకలేదని నాయకులు మంత్రులకు వివరించారు. ఈ పార్లమెంట్ సమావేశంలో తమను ఎస్టీ జాబితాలోకి చేర్చే విధంగా బిల్లు ప్రవేశపెట్టాలని మంత్రులను కోరారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా గంగపుత్ర సంఘం అదికార ప్రతినిధి గుమ్ముల శ్రీనివాస్, జిల్లా యువజన విభాగం అద్యక్షులు నాగరాజు, నాయకులు నర్సింగరావు, తోకల అవినాష్, అంజి, ఊటూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్‌జ్యోతికి వినతి పత్రం ఇస్తున్న గంగపుత్ర సంఘం నాయకులు

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ధర్నా



డీఈవో రవికాంత్‌రావుకు వినతి ప్రతం ఇస్తున్న ఎన్‌టీఎస్‌ఎఫ్ నాయకులు

మంచిర్యాల టౌన్: ప్రభుత్వం వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్(ఎన్‌టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని డీఈవో రవికాంత్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఉపాధ్యాయుల నియామకానికి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంద్వారా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల విషయంలో నియంత్రణ చట్టం అమలుకావడంలేదని, జీఓ నెం. 42 ఉన్నదా అనే అనుమానం కలుగుతోందన్నారు. అధికారులు స్పందించి అధిక ఫీజుల దోపిడీని అరికట్టడంతోపాటు సంబంధిత విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు ఎండి అజ్మత్‌ఖాన్, నాయకులు నవీన్, శశి, కార్తీక్, రాకేష్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

13న ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు

మంచిర్యాల టౌన్: ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ పోటీలను ఈ నెల 13న నస్పూర్ మండలం సిసిసిలోని మార్టిన్స్ గ్రామర్ హస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు హ్యాంబ్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్యాంసుంధర్‌రావు, కార్యదర్శి కనపర్తి రమేష్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అండర్ -19 బాల, బాలికల విభాగంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, బోనఫైడ్ సర్టిఫికేట్, 10వ తరగతి మార్కుల జాబితాతోపాటు 2 ఫొటోలతో పీఈటీ శ్రీధర్‌కు రిపోర్టు చేయాలని కోరారు. వివరాలకు 9866395859 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్రారంభమైన ఐసెట్ చివరి విడత కౌన్సెలింగ్

బెల్లంపల్లి టౌన్ : బెల్లంపల్లి పట్టణం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టీఎస్ ఐసెట్ చివరి విడత కౌన్సెలింగ్ మంగళవారం ప్రారంభం అయింది. ఉదయం 9గంటలకు ప్రారంభమైన కౌన్సిలింగ్ 1వ ర్యాంకు నుంచి చివరి ర్యాంకు వరకు కౌన్సెలింగ్ కొనసాగింది. ఈ కౌన్సెలింగ్‌కు 48 మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి హాజరయ్యారు. కాగా నేడు ఉదయం 9గంటలకు రెండో రోజు కౌన్సెలింగ్ కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపల్ బీ కరుణకుమార్ తెలిపారు.

బీజేపీలో యువకుల చేరిక

నెన్నెల: మండలంలోని నందులపల్లిలో 20 మంది యువకులు మంగళవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, బీజేపీ నియోజకవర్గ నాయకుడు ఏమాజి యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని మోదీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారని ఏమోజీ పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బాధ్యులు శైలెందర్ సింగ్, జిల్లా కార్యదర్శి కోయిల్‌కార్ గోవర్ధన్, నాయకులు కోడె సత్యనారాయణ రెడ్డి, కామెర లక్ష్మణ్, దుర్గం వసంత్ పాల్గొన్నారు.

తాగునీటి అవసరాలను తీర్చేందుకే చేతి పంపుల ఏర్పాటు

● మున్సిపాలిటీ ప్రజల సంక్షేమమే లక్ష్యం ● ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు


విద్యుత్ రక్షిత నీటిపంపును ప్రారంభిస్తున్న విప్ నల్లాల ఓదెలు

మందమర్రి: తాగునీటి అవసరాలను తీర్చేందుకే చేతి పంపులను ఏర్పాటు చేయడంతో పాటు వాటికి విద్యుత్ మోటార్లను అమరుస్తున్నామని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు తెలిపారు. మంగళవారం 1వ వార్డు యాపల్ ఏరియాలో విద్యుత్ రక్షిత నీటి పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. గత పాలకులు ఎప్పుడు కూడా మున్సిపాలిటి ప్రజలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి కోట్ల నిధులతో వార్డుల సమగ్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇటీవలే మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసామన్నారు. వెంటనే మంత్రి మూడు కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఆ నిధులతో రోడ్లు, డ్రైనేజీలతోపాటు అవసరమైతే తాగునీటి సమస్య ఉన్నచోట చేతి పంపును ఏర్పాటు చేసి విద్యుత్ మోటార్లను అమర్చుతామన్నారు. ఎమ్మెల్యే నిధులతో మున్సిపాలిటీలో పెద్ద మొత్తంలో చేతి పంపులకు విద్యుత్ మోటార్లు అందజేశామని ఎవరూ కష్టపడకుండా సులువుగా నీరు పట్టుకునే విధంగా చర్యలు చేపట్టామన్నా రు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుం డ పని చేయడమే తమ ప్రధాన కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు ఎస్ ప్రభాకర్, చేకూరి సత్యనారాయణ రెడ్డి, ఎండీ అబ్బాస్, మీనం మల్లయ్య, వార్డు అధ్యక్షులు వేముల నర్సయ్య, అధ్యక్షురాలు అమృత రమాదేవి, మైనార్టీ నాయకులు ఎండీ ఖలీం, అఖిలేష్‌పాండే, ఎండీ కరీం, ఫాని, తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తి, ఉత్పాదకతలపై ఆర్జీ-2 జీఎం సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ: ఉత్పత్తి, ఉత్పాదకతలపై మంగళవారం ఆర్జీ-2 జీఎం విజయబాబు మైన్స్‌కమిటీ, సేఫ్టీ కమిటీ, పిట్‌కమిటీ నాయకులు అధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా జీఎం మాట్లాడారు. నెలవారీ లక్ష్యాలను అధిగమిస్తేనే వార్షిక లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. భూగర్భ గనులు లాభాల్లోకి వస్తేనే సంస్థ అభివృద్ధికి చెందరుతుందన్నారు. సమావేశంలో వీకేపీ గ్రూప్ ఏజంట్ నాగేశ్వరరావు, మేనేజర్ నర్సింహారావు, టీబీజీకేఎస్, హెచ్ఎంఎస్‌ల పిట్ సెక్రెటరీలు స్వామి, పెరుమయ్యలతోపాటు సేఫ్టీ, మైన్స్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

కేకే ఓసీ ఫిట్ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు


వెంకటేశ్వర్లు

మందమర్రి రూరల్: మందమర్రిలోని కేకే ఓసీ ప్రాజెక్టు ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శిగా మట్టపర్తి వెంకటేశ్వర్లును నియమించారు. మంగళవారం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలెంద్ర సత్య నారాయణ ఆధ్వర్యంలో ఓసీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావే శానికి ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ సీనియర్ నాయకుడు చిప్ప నర్సయ్య హాజరయ్యారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను ఫిట్ కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు సలెంద్ర సత్యనారాయణకు, చిప్ప నర్సయ్యకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు రాజేషం, భీమరాజుల సుధర్శన్, ఆర్ వెంకన్న, సర్జన్, లక్ష్మణ్, మల్లేష్, రాజనర్సు పాల్గొన్నారు.

'సీఎండీ విధానాలతో సంస్థకు నష్టం'

బెల్లంపల్లి టౌన్ : సింగరేణి సీఎండీ శ్రీధర్ విధానాలతో సంస్థకు తీరని నష్టం జరుగుతోందని భారతీయ మజ్దూర్‌సంగ్ (బీఎంఎస్), జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి రాజమల్లు ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో లాభాల వాటా కోసం కోర్టుల్లో న్యాయపో రా టాలు చేస్తున్న ఆంధ్రా నాయకులకు మద్దతు ఇస్తూ తాడిచెర్ల బొగ్గు బ్లాకును ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు సీఎండీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలోని బెల్లం పల్లి రీజియన్‌లో బొగ్గు, ఇసుక కుంభకోణాలకు పాల్పడ్డ అధికా రులను కాపాడుతున్నారని ఆయన తెలిపారు. ఈ విధానాల ద్వారా సింగరేణి సంస్థకు సామాజికంగా, ఆర్థికంగా తీరని నష్టం వాటిల్లుతోందని, ఈ విధానాలను సీఎండీ మానుకోవాలని కోరారు.

సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సులు

● శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణ

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2017-18 సంవత్సరానికి గానూ వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షణ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీజీఎం పర్సనల్ కిరణ్ తెలిపారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్(డీటీపీ), ఫాస్ట్‌ఫుడ్, క్యాటరింగ్, సారీరోలింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, మగ్గం, రెక్జిన్, లెదర్ బ్యాగుల మేకింగ్, మోటర్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఇందులో టైలరింగ్ కోర్సులు 4, బ్యూటిషియన్ కోర్సులు 2, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు 2, కంప్యూటర్(డీటీపీ)2, ఫాస్ట్‌ఫుడ్, క్యాటరింగ్ 2, సారీ రోలింగ్ 2, స్పోకెన్ ఇంగ్లీష్ 2, మగ్గం వర్క్స్ 1, రెగ్జిన్,లెదర్ బ్యాగ్ మేకింగ్ 2, మోటర్ డ్రైవింగ్ 2కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల యువతీయువకులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలి

శ్రీరాంపూర్: ఆర్కె-7గని మేనేజర్ జాఫర్ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య తెలిపారు. శ్రీరాంపూర్‌లోని ఆర్కె-7గని నూతన మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ జాఫర్‌కు మంగళవారం ఏఐటీయూసీ నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.

ఈ సందర్భంగా ఏ ఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య మాట్లాడుతూ ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమం విషయంలో తమ యూనియన్ పూర్తిగా సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కొట్టె కిషన్‌రావు ఫిట్ కార్యదర్శి నెరువట్ల మల్లేష్, ఫిట్ ఉపాధ్యక్షుడు కోడి వెంకటేశం, మైనింగ్ ఇన్‌చార్జీ పారుపెల్లి రాజేందర్, ట్రేడ్స్‌మెన్ ఇన్‌చార్జీ తోట దేవెందర్, మైనింగ్ ఇన్‌చార్జీ రామారావు, ఫిట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రేగుల శంకర్, షిఫ్టు ఇన్‌చార్జీలు దేవరకొండ లింగయ్య, పెద్దన్న, ఎల్లయ్య, శంకర్, సత్తయ్య, బేర రవీందర్, ప్రతాప్, అన్వర్, నారాయణ, శాంతయ్య, వీరస్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆర్కె-7 మేనేజర్‌ను సన్మానిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

నల్లనేలకు ఇక ఎన్ని'కళ'

● తేదీ ప్రకటనకు 14న సమావేశం ● సెప్టెంబర్ మొదటి వారంలో ఎన్నికలు ఉండే అవకాశం

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల): నల్లనేలకు ఎన్ని'కళ' వచ్చింది. సింగరేణిలో యూనియన్ గుర్తింపు ఎన్నికలకు కసరత్తు మొదలైంది. ఎన్నికల అధికారిగా డిప్యూటీ సీ ఎల్‌సీ శ్యాంసుందర్‌రావు వ్యవహరించనున్నారు. మొ త్తం ఆరు జిల్లాలలోని 12 ఏరియాల్లో ఈ ఎన్నికలు జ రగనున్నాయి. గుర్తింపు సంఘంతో పాటు సంప్రదింపు ల హోదా కలిగే సంఘాలను కార్మికులు ఎన్నుకోనున్నా రు. ప్రస్తుతం సింగరేణిలో గుర్తింపు సంఘంగా అధి కార టీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ కొనసాగుతోంది. సంప్రదింపుల హోదాలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్‌లు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏడాది కిందనే జరగాల్సిన యూనియన్ ఎన్నికలు ఇ ప్పుడు జరగనున్నాయి. 14న హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్యాం సుందర్‌రావు యూనియన్ ఎన్నికల్లో పోటీకి అర్హత గ ల మొత్తం 17 కార్మిక సంఘాలను సమావేశానికి ఆహ్వానిస్తూ మంగళవారం లేఖలు పంపారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, బీఎంఎస్, సీఐటీయూ, టీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్, ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ, ఐఎన్‌టీయూఐసీలోని మరో రెండు గ్రూపులకు ఇతర రీజనల్ యూనియన్‌లకు ఈ లేఖలు అందాయి. ఇంతకు ముందే జరిగిన సమావేశంలో పలు యూనియన్‌లు సభ్యత్వ రిటర్న్‌ను కూడా సమర్పించాయి. యూనియన్ ఎన్నికలు సెప్టెంబర్ మొదటి వారంలో జరిగే అవకాశం ఉంది. యూనియన్ ఎన్నికల తేదీతో పాటు పూర్తి షెడ్యూల్‌ను ప్రకటిస్తారు. ఎన్నికల్లో తాము పోటీ చేయడానికి సిద్ధమేనని, యూనియన్ ఎన్నికల తేదీ ఎప్పుడు ప్రకటించినా తాము సిద్ధంగా ఉన్నామని ఏఐటీయూసీ సింగరేణి విభాగం ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి బీ జనక్‌ప్రసాద్, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మంద నర్సింహరావు, తదితరులు పేర్కొన్నారు. 2012 జూలైలో ఎన్నికలు జరగగా ఏడాది ఆలస్యంగా ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నాయి. గుర్తింపు యూనియన్‌కు నాలుగు సంవత్సరాల పదవీకాలం ఉంటుంది.

● వారసత్వంపై నిర్ణయం లేకుండానే..

సింగరేణిలో గత 2016లో దసరా కానుకగా కార్మికులకు సీఎం కేసీఆర్ ప్రకటించిన వారసత్వ ఉద్యోగాల కల్పనకు సంబంధించిన సర్క్యులర్‌ను హైకోర్టు కొట్టివేసిన, సుప్రింకోర్టు యథాతథంగా అదే నిర్ణయాన్ని ప్రకటించిన నేపథ్యంలో జాతీయ కార్మిక సంఘాలు పది రోజుల పాటు జూన్‌లో సమ్మె నిర్వహించినప్పటికీ ఎలాంటి పలితం దక్కలేదు. ఇప్పటికి దానిపై మరో సారి జూలై 27న జాతీయ సంఘాలు సమ్మె నోటీసు ఇచ్చాయి. యాజమాన్యం, ప్రభుత్వం దీనిపై న్యాయకోవిధులతో చర్చలు జరుపుతున్నామని అంటున్నారు. అయితే విషయం తేలాల్సి ఉంది. విషయం తేలక ముందే ఎన్నికలకు వెళ్లడం వల్ల జాతీయ సంఘాలకు లాభం జరిగే అవకాశం ఉందని ఆ సంఘాలు భావిస్తున్నాయి. మరో వైపు టీబీజీకేఎస్‌కు ఇది కొంత ఇబ్బందికరంగా ఉండే అవకాశం ఉంది. ఆ ప్రభావం తమ మీద పడదని సీఎం ఖచ్చితంగా కార్మికులకు న్యాయం చేస్తారని టీబీజీకేఎస్ నాయకులు పేర్కొంటున్నారు.

'పదవీ విరమణ రోజే కార్మికులకు బెనిఫిట్స్ చెల్లించాలి'


ఎస్సార్పీ-3 గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న బాజీసైదా

శ్రీరాంపూర్: సింగరేణి సంస్థలో పని చేసి పదవీ విరమణ పొందే కార్మికులకు పదవీ విరమణ చేసిన రోజునే అన్ని రకాల బెనిఫిట్స్ చెల్లించాలని ఏఐటీయూసీ కార్యదర్శి బాజీసైదా పేర్కొన్నారు. మంగళవారం ఆయన శ్రీరాంపూర్‌లోని ఎస్సార్పీ-3గనిని సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్న కాలంలో సీఎంపీఎఫ్‌లో ఉన్న అవకతవకలను సరి చేయడానికి సీఎంపీఎఫ్ అధికారులను సింగరేణి ప్రాంతాలకు పిలిపించి కార్మికుల సీఎంపీఎఫ్ ఖాతాలో లోటుపాట్లను సరి చేశామని గుర్తు చేశారు. సీఎంపీఎఫ్ ఖాతాలను క్రమబద్ధీకరించేందుకు ప్రతి గనికి సంక్షేమాధికారిని, క్లర్కను పంపించి రికార్డులు సరి చేశామన్నారు. ఆతర్వాత కార్మికుడి పదవీ విరమణ రోజు అధికారులు, గుర్తింపు సంఘం నాయకుల చేతుల మీదుగా కార్మికుడికి రావాల్సిన బెనిఫిట్స్ అందజేసేవారమన్నారు. ప్రస్తుతం దిగిపోయే కార్మికుడికి సీఎంపీఎఫ్ చెక్కులు అందజేయడం లేదని తెలిపారు. సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పే యాజమాన్యం కనీసం డాక్యుమెంట్ల పేపర్లను కూడా కార్మికులకు సరఫరా చేయకపోవడం విచారకరమన్నారు. ఈ నెల 31న దిగిపోయే కార్మికులకు సంబందించిన సీఎంపీఎఫ్, బ్యాంక్ చెక్‌ను పదవీ విరమణ రోజే వేదికపై ఇవ్వకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేక శ్రీను, వీరమల్లు, లక్ష్మినారాయణ, పులి రాజయ్య, తీగల కొమురయ్య, ప్రశాంత్, లింగయ్య, నాగభూషణం, భాస్కర్‌రావు, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

సైటాఫీస్‌లో వసతులు కల్పించాలని వినతి


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: 8ఇంక్లయిన్ గని ఆవరణలోకి మార్చిన ఓసీపీ-3 సైటాఫీస్‌లో సౌకర్యాలు కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు మంగళవారం అసిస్టెంట్ మేనేజర్ రాముడుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించకుండానే కృషిభవన్‌ను తరలించినట్టు పేర్కొన్నారు. క్యాంటీన్, పార్కింగ్ స్థలాలు సరిపోవడంలేదని, తాగునీటి వసతి, లైటింగ్ లేదని తెలిపారు. మరుగుదొడ్లను నిర్మించడంతో పాటు షెల్టర్‌లలో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్రకాష్, రాజారత్నం, వెంకటేశ్వర్లు, భూమయ్య, రమేష్, రవీందర్, రాజయ్య, కొంరయ్య, నారాయణ, పండిట్‌బాబు, శంకర్ పాల్గొన్నారు.

'అవినీతిపై ప్రశ్నించే నాయకులను అణచివేస్తారా.?'

యైటింక్లయిన్‌కాలనీ: సంస్థలో జరిగిన అవినీతి వ్యవహారాలపై ప్రశ్నించిన నాయకులను అణిచివేస్తారా అని జాతీయ సంఘాల నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని ప్రశ్నించారు. మంగళవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాలను అణిచి వేసే ధోరణిని అవలంభించడం సరికాదని పేర్కొన్నారు. వీఆర్ఎస్ సాధనకు చేసిన సమ్మెలో క్రియాశీలకంగా పనిచేసిన ముగ్గురు హెచ్ఎంఎస్ నాయకులను కక్షపూరిత ంగా బదిలీ చేసిందన్నారు. ఓసీపీ-3 ప్రమాదంలో మరణించిన ఓవర్‌మెన్‌కు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేయడంతో పాటు ప్రధాని కార్యాలయానికి అధికారుల అవినీతిపై ఫిర్యాదు చేసినందుకు హెచ్ఎంఎస్ నాయకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నట్టు జాతీయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించడం చేతగాని టీబీజీకేఎస్ పరిష్కారం కోసం పోరాడుతున్న వారికి అడ్డుపడుతున్నదన్నారు. విలేకరుల సమావేశంలో జాతీయ సంఘాల నాయకులు ప్రకాష్, బుర్ర తిరు పతి, ఉల్లి మొగిలి, గోపాల్‌రెడ్డి, కొండ్ర సత్యనారాయణ, ప్రభాకర్, కేవన్ రెడ్డి, మల్ల య్య, సోమయాజులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జాతీయ సంఘాల నాయకులు

కార్మికున్ని సస్పెండ్ చేయడం తగదు

గోదావరిఖని: ఆర్‌జీ-1 పరిధిలోని మేడిపల్లి ఓసీపీలో ఫైర్‌కోల్ మీద పడి నలుగురు కార్మికులు గాయపడితే అధికారుల తప్పిదం కప్పిపుచ్చుకునేందుకు ఫీడర్‌బ్రేకర్ వద్ద పని చేస్తున్న కార్మికున్ని బాధ్యున్ని చేస్తూ సస్పెండ్ చేయడం తగదని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై గట్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా సంబంధం లేదని కార్మికులపై చర్యలు తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు, సస్పెండ్ చేసిన కార్మికున్ని వెంటనే విదుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కలెక్టర్ సీరియస్..

- వాంకిడి మండలం మర్కగూడలో పర్యటన
- పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, ఎస్సీ హాస్టల్ తనిఖీ
- ఉపాధ్యాయుడు, అంగన్‌వాడీ కార్యకర్త సస్పెన్షన్
- వసతిగృహం అధికారి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు చార్జీ మెమోలు జారీ



వాంకిడి మండలం మర్కగూడలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, వాంకిడిలో మొక్కలు నాటుతున్న కలెక్టర్ చంపాలాల్

వాంకిడి: జిల్లా పరిపాలనాధికారి చంపాలాల్ మంగళవారం సీరియస్ అయ్యారు. ఉదయం మండలంలోని మర్కగూడ గిరిజన పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, వాంకిడి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మర్కగూడ గ్రామంలో ఉపాధ్యాయుడు, అంగన్‌వాడీ కార్యకర్తలు గైర్హాజరు కావడం పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం తలుపులు తెరుచుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులతో పాఠశాల తలుపులు తెరిపించి గదులను పరిశీలించారు. పాఠశాల గదులు అపరిశుభ్రంగా బూజు పట్టి ఉండడం, జాతీయ జెండాతోపాటు జాతీయ నాయకులైన గాంధీ, అంబేద్కర్‌ల చిత్రపటాలు కిందపడి ఉండడంతో ఉపాధ్యాయుడి పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులను విస్మరించిన ఉపాధ్యాయుడితో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలను సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఐటీడీఏ పాఠశాలలను సక్రమంగా పర్యవేక్షించనందుకు స్కూల్‌కాంప్లెక్స్ హెచ్‌ఎంకు చార్జీ మెమో జారీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గత ఎనిమిది సంవత్సరాల నుంచి మంచినీటి పథకం పనిచేయడంలేదని స్థానికులు పరిపాలనాధికారి దృష్టికి తీసుకువచ్చారు. మంచినీటి పథకం పనిచేసేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. వసతిగృహంలో సిబ్బంది ఎవరు అందుబాటులో లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. వసతిగృహంలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతి కల్పించడం లేదన్న ఫిర్యాదులు ఉన్నాయని మెనూ ప్రకారం భోజన వసతి కల్పించకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ పేర్కొన్నారు. వసతిగృహం అధికారి తిరుపతికి చార్జీ మెమో జారీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విధులను విస్మరిస్తే కఠిన చర్యలు..

ఉపాధ్యాయులు, వసతిగృహాల వార్డెన్లు విధులను విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ చంపాలాల్ హెచ్చరించారు. వాంకిడి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన మొక్కలు నాటారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వాంకిడి, కెరమెరి, తిర్యాని మండలాల్లో ఉపాధ్యాయులను సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయని, ఉపాధ్యాయులు విధులను సక్రమంగా నిర్వర్తించి విద్యార్థులకు విద్యాభ్యాసం చేయాలన్నారు. ప్రతి రోజు మూడు మండలాల్లో జిల్లా అధికారులతో పర్యవేక్షణ జరిపిస్తామని, విధులకు ఎగనామం పెట్టే వారిని ఉపేక్షించేది లేదన్నారు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు వలంటీర్లను పెట్టుకుని పాఠశాలలు నడిపిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని ఇలాంటి పనులు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. వసతిగృహాల్లో వార్డెన్లు అందుబాటులో ఉండి మెనూను ప్రకారం భోజన వసతి కల్పించాలన్నారు. వసతిగృహాల్లో మెనూ పాటించకపోతే వార్డెన్‌పై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలని జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు




లింగాపూర్‌లో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఆసిఫాబాద్: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు మంగళవారం తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టి తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పించారు. జిల్లా కేంద్రంతోపాటు కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాల, చింతలమానెపల్లి, బెజ్జూరు, దహెగాం, వాంకిడి, కెరమెరి, రెబ్బెన, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లో ఉపాధ్యాయ సంఘాలు తహసీల్దార్ కార్యాలయాలకు వినతి పత్రం అందజేశారు. జిల్లా కేంద్రమైన ఆసిఫాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ భౌమిక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2004 నుంచి నియమించడిన ఉద్యోగ ఉపాధ్యాయులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. ఈ పథకం అమలైన తరువాత ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెన్షన్ బెనిఫిట్స్ అందక ఆర్థికంగా చితికిపోతున్నారన్నారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఒక్క రోజు సామూహిక సెలవుతో పాటు జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌టీయూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి ఊశన్న, ఉపాధ్యక్షులు హేమంత్‌సిండె, కోశాధికారి రమేష్, నవీన్‌కుమార్, టీపీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చైతన్యకుమార్ ఇతర సంఘాల నాయకులు తారాచంద్, దేవాజీ, సుదర్శణ్ పాల్గొన్నారు.

భూమి వివరాలు సకాలంలో పూర్తి చేయాలి : ఆర్డీవో సురేష్



కేజీబీవీలో విచారణ జరుపుతున్న ఆర్డీవో కదం సురేష్



తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో

సిర్పూర్(యు) : ఆయా గ్రామాల్లో భూమి వివరాలను సేకరించడం సకాలంలో పూర్తి చేయాలని ఆర్డీవో కదం సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే సెటిల్మెంట్ కార్యక్రమానికి కార్యాచరణ రూపొందించి సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆయన సందిర్శంచారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న వివాదాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ జరిపారు. ఆయన వెంట తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, వీఆర్వోలు అశోక్, శంకర్, దిలీప్, ఆర్ఐ సంతోష్ తదితరులు ఉన్నారు.

11న జోడేఘాట్‌లోని స్మృతిచిహ్నాం నిర్వహణ కోసం ఇంటర్వ్యూలు

ఆసిఫాబాద్‌రూరల్: కెరమెరి మండలం జోడేఘాట్‌లోని కుమరం భీం మ్యూజియం, స్మృతిచిహ్నాం నిర్వహణ కోసం తాత్కాలిక పద్ధతిపై ఉద్యోగుల నియామకం కోసం ఈనెల 11న ఉట్నూర్‌లోని పీఎంఆర్‌సీ భవనంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారి ఆర్వీ కర్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. గత మాసంలో స్మృతిచిహ్నాం, మ్యూజియం నిర్వహణ కోసం మ్యూజియంఅసిస్టెంట్, వాచ్‌మెన్ కం ఆఫీసు సబార్డినేట్, స్వీపర్ పోస్టుల కోసం నోటిఫికేషన్ జారీ చేశామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు ఈనెల 11న జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.

12న ప్లాస్టిక్ సర్జరీ స్క్రీనింగ్ క్యాంపు

ఆసిఫాబాద్‌రూరల్: మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఈనెల 12న ఉచిత ప్లాస్టిక్ సర్జరీ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఏపీఎం పీడబ్ల్యుడీ చిముర్తపెల్లి సంతోష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కుమరం భీం జిల్లాలోని ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కిడ్నీ బాధితులకు పరామర్శ..

- వంజరిగూడను సందర్శించిన గ్రంథాలయ చైర్మన్



కిడ్నీ బాధితులతో మాట్లాడుతున్న గ్రంథాలయ చైర్మన్ యాదవ్‌రావు

లింగాపూర్: మండలంలోని వంజరిగూడ గ్రామాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు సందర్శించి కిడ్నీ బాధితులను పరామర్శించారు. మంగళవారం వంజరిగూడ గ్రామానికి చేరుకుని గ్రామంలోని గ్రామస్థులు వినియోగిస్తున్న బోరు బావిని పరిశీలించారు. అనంతరం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రాంచందర్‌ను పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారికి ప్రభుత్వం తరుపున బాధితులకు వైద్య సహాయం అందిస్తామన్నారు. త్వరలోనే ప్రత్యేక వైద్య క్యాంపు ఏర్పాటు చేస్తామన్నారు. తాగునీటి కోసం మినరల్ వాటర్ ప్లాంటును త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఆయన వెంట వరంజి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు నాగరగోజ్ విశ్వంబర్, జిల్లా అధ్యక్షుడు తిరుపతి గిత్తే, సభ్యులు గోపినాథ్, నాగ్‌నాథ్, నాథరావు, లక్ష్మణ్, సంగ్రాం తదితరులు ఉన్నారు.

ఎజెన్సీలో గిరిజనేతరులను ఆదుకోవాలి

వంజరి సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు నాగరగోజ్ విశ్వంబర్

లింగాపూర్: తరతరాలుగా ఆదివాసీలతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న గిరిజనేతరులను ప్రభుత్వం ఆదుకోవాలని వంజరి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు నాగరగోజ్ విశ్వంబర్ అన్నారు. మంగళవారం మండలంలోని వంజరిగూడ గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్ల తరబడి గిరిజనులతో పాటు వంజరిగూడ గ్రామంలో 1950 నుంచి ఇక్కడే స్థిర పడ్డారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో సభ్యులు గోపినాథ్, తిరుపతి, సర్పంచ్ యేనబాయి గుణవంత్‌రావు, నాథరావు, లక్ష్మణ్, నాందేవ్, సంగ్రాం, నాగనాథ్ గ్రామస్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వంజరి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు విశ్వంబర్

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది ధర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

- ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.
- ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యవదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యవదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I) అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
